ప్రజాశక్తి
మంగళవారం 7 నవంబర్ 2023
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

సిగ్నల్ ఓవర్ షూటే కారణమా ?

◆ కంటకాపల్లి రైలు ప్రమాద ఘటనపై సిఆర్ఎస్ నిర్ధారణ ఇదేనా !

◆ ప్రాథమిక సాక్షులు, ఆధారాల పరిశీలన ◆ రైల్వే బోర్డుకు త్వరలో నివేదిక

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కంటకాపల్లి వద్ద ఢీకొన్న రైళ్లు (ఫైల్‌ఫొటో)

గత నెల 29న విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాద ఘటనపై దక్షిణ మధ్య రైల్వే అధికారి సక్సేనా నేతృత్వంలో పది మంది సభ్యుల బృందం నిర్వహించిన విచారణ సోమ వారంతో పూర్తయ్యింది. ఘటనకే పరిమితమయ్యారా ? ఈ దుర్ఘటనకు దారితీసిన వాస్తవ పరిస్థితులను పరిగణ లోకి తీసుకున్నారా ? అంటే తొలి అంశానికే విచారణ కమిటీ ప్రాధాన్యమిచ్చి ఒక నిర్ధారణకు వచ్చినట్లు స్పష్టమైంది. మొత్తంగా చూస్తే సిగ్నల్ ఓవర్ షూట్ ఈ ప్రమాదానికి కారణమని తేల్చినట్లు తెలుస్తోంది. గత నెల 29 ఆదివారం సాయంత్రం 6.45 గంటలకు ఘటన జరగ్గా 30న బృందం విశాఖకు చేరుకుని హుటాహుటిన అదే రోజు ఘటనా స్థలానికి వెళ్లింది. ఆ తర్వాత మరోదఫా రెండు సార్లు కంటకాపల్లి - కొత్తవలస మధ్య ఈ బృందం పరిశీలన జరిపింది. అనంతరం సుమారు 50 మందికిపైగా సాక్షులను ఈ ఘటనపై ప్రాథమికంగా విచారణ చేసింది. కమిటీ సోమవారం ఢిల్లీకి పయనమై రైల్వే బోర్డుకు త్వరలో నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది.

నివేదికలో ఏముండొచ్చు..?

సిగ్నల్ ఓవర్ షూట్ అంటే లోకో పైలట్ సిగ్నల్‌ను చూసి కూడా ముందుకు వెళ్లిపోవడం. ఈ కారణంగానే ఆ రోజు ప్రమాదం జరిగి ఉంటుందన్న నివేదికలు సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది. అందుకు దారితీసిన పరిస్థితులను మాత్రం విచారణ కమిటీ పరిగణలోకి తీసుకున్నట్లు లేదు. మీడియాలో కథనాలు, ప్రత్యక్ష సాక్షులందించిన విషయాలు, ఆ రోజు విధుల్లో ఉన్న రైల్వే ఉన్నతాధికారులు, సిబ్బందిని కూడా దఫదఫాలుగా బృందం విచారించినట్లు తెలుస్తోంది. అత్య ధిక మంది ఒకే అంశాన్ని పదేపదే విచారణ కమిటీకి చెబితే అదే ఫైనల్ నిర్ణయంగా ఇలాంటి సందర్భాల్లో ఉంటుందన్నది సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ నెల 29న ఉదయం నుంచీ సిగ్నల్ సిస్టం పనిచేయడం లేదన్నది ఘటనానంతరం రైల్వే సిబ్బంది చెబు తున్నారు. వాకీటాకీలు కూడా పనిచేయలేదన్నది వెల్లడైంది.

కంటకాపల్లి వద్ద జరిగిన ఘటనకు రాయగడ రైలుకు డెడ్ ఇంజిన్‌ను అమర్చడమూ ప్రధాన కారణంగా తెలుస్తోంది. 14 మంది మృత్యువాత పడటం, ఇతర అంశాలను కమిటీ పరిగణలోకి తీసుకుందా ? అనేది నేడు ప్రశ్నార్థకంగా మారింది.

సిగ్నల్ సిస్టంపై అవగాహన ఉందా?

ఆటోమేటిక్ సిగ్నల్ ట్రాక్ ఎపిలో విశాఖ - విజయనగరం మిగతా 2లో..

పనులు జరిగిన చోట మోహరించిన పోలీసులు

పోలీసు బలగాల నడుమ..

హెటిరో పైపులైన్ పనులు ప్రారంభం

రాజయ్యపేట గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసిన వైనం

ప్రజాశక్తి - నక్కపల్లి, అనకాపల్లి : హెటిరో డ్రగ్స్ కంపెనీ కొత్త పైపులైన్ పనులు ఆదివారం పోలీసు బలగాల నడుమ ప్రారంభమయ్యాయి. ఈ పైపులైన్‌కు వ్యతిరేకంగా సుదీర్ఘకాలంగా మత్స్యకారులు, ప్రజలు పోరాడుతున్న నేపథ్యంలో అక్కడ ఎటువంటి గొడవలూ జరగకుండా డిఎస్‌పిలు మహేశ్వరరావు, శ్రీనివాసరావు, పది మంది సిఐలు, 20 మంది ఎస్ఐలు, సుమారు 400 మంది కానిస్టేబుళ్లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎఎస్‌పి ఆదిరాజ్ సింగ్ రాణా కూడా వచ్చి పర్యవేక్షించారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ నుంచి వెలువడే వ్యర్థ జలాలను సముద్రంలోకి వదలడానికి మిగతా 2లో..

పోలీసు నిర్బంధాన్ని ఖండించండి : సిపిఎం

హెటిరో డ్రగ్స్ కంపెనీ కొత్తగా వేస్తున్న పైపులైన్‌కు సంబంధించిన అంశం జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో విచారణలో ఉండగా చట్టాలను ఉల్లంఘించి సోమవారం రాజయ్యపేట గ్రామంలో పెద్దఎత్తున పోలీసులను మోహరించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి సంబంధిత యాజమాన్యం పైపులైన్‌ను వేయడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. హెటిరో డ్రగ్స్ మందుల మిగతా 2లో..

8న విద్యాసంస్థల బంద్‌కు మద్దతు

వార్త 2లో..

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

వార్త 5లో..

విశాఖ అభివృద్ధి చంద్రబాబుకు ఇష్టంలేదు

వార్త 4లో..

105 మంది రైతు బజార్ కార్డుల రద్దు

- పలువురికి నోటీసుల జారీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని రైతు బజార్లకు ఏడాది కాలంగా హాజరు కాని 105 మంది రైతుల తాలూకా రైతు బజార్ కార్డులను రద్దు చేసినట్టు విశాఖ జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ సోమవారం తెలిపారు. 1825 మందికి రైతు బజార్లలో అమ్మకాలు చేపట్టేందుకు కార్డులు జారీ చేయగా 105 మంది ఏడాది కాలంగా హాజరు కావడం లేదన్నారు. స్థానిక తహశీల్దార్లు, మార్కెటింగ్ శాఖల అధికారులు నిర్వహించిన తనిఖీల్లో మరొక 165 మంది అనర్హులున్నట్లు గుర్తించామని, వారికి నోటీసులు జారీ చేశామని వెల్లడించారు. అర్హులైనప్పటికీ సంబంధిత ధ్రువపత్రాలు సరిగ్గా సమర్పించని మరొక 64 మంది రైతులకు కూడా నోటీసులు ఇచ్చామన్నారు. నోటీసులు అందుకున్న రైతులు వారం రోజుల్లోగా సంబంధిత ధ్రువపత్రాలను జిల్లా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారి, విశాఖపట్నం కార్యాలయంలో మిగతా 2లో..

కార్పొరేట్‌కు ధీటుగా కెజిహెచ్‌లో సేవలు

◆ అందుబాటులోకి రూ.5.16 కోట్ల విలువైన వైద్య పరికరాలు

◆ విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున వెల్లడి

వైద్య పరికరాల పనితీరును అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నాడు - నేడు పథకం, ప్రయివేటు కంపెనీల సిఎస్ఆర్ నిధుల సహకారంతో కెజిహెచ్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, కార్పొరేట్‌కు ధీటుగా పేద ప్రజలకు ఇక్కడ మరిన్ని వైద్య సేవలు అందించనున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. రూ.5.16 కోట్ల సిఎస్ఆర్ నిధులతో హెచ్‌పిసిఎల్ సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను, ఆక్సిజన్ యంత్రాలను, స్ట్రెచర్లను హెచ్‌పిసిఎల్ ఇడి వి.రత్నరాజ్, సిజిఎం కిరణ్ కమార్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఇతర వైద్యాధికారులతో కలిసి స్థానిక కెజిహెచ్ సిఎస్ఆర్ బ్లాక్‌లో సోమవారం కలెక్టర్ అందుబాటులోకి తెచ్చారు. ఒక్కో పరికరం వద్దకు వెళ్లి వాటి పనితీరు, ప్రయోజనాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు అనుగుణంగా హెచ్‌పిసిఎల్ కంపెనీ ముందుకు వచ్చి సహకారం అందించటం అభినందనీయమన్నారు. ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్సులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రజలు మిగతా 2లో..

నాతయ్యపాలెం / గంభీరం / దేశపాత్రునిపాలెం
శివకాశి అయ్యన్ బాణాసంచా షోరూమ్
షీలానగర్: NH-5, మార్బుల్ షాప్ ఎదురుగా, నాతయ్యపాలెం, BHPV పోస్ట్, విశాఖపట్నం
గంభీరం: పైడా కాలేజ్ ఎదురుగా, శశి కాలేజ్ రోడ్, గంభీరం, విశాఖపట్నం
దేశపాత్రునిపాలెం: పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా
అయ్యన్ గ్రీన్ క్రాకర్స్ అమ్మబడును
AYYAN'S GREEN CRACKERS AVAILABLE
❖COMPANY FRESH ITEM ❖GENUINE RATES
BUNNY BRAND FANCY FIREWORKS
SIVAKASI'S Ayyan's FIRE WORKS
For Rates Visit: www.vizagayyan.in
NH-5, Opp. Marble Shop, Natayyapalem, SHEELANAGAR, Vizag -12.
Opp. Pydah College, Sasi College Road, GAMBHIRAM, Vizag.
Paravada Mandalam, DESAPATRUNIPALEM, Anakapalli Dist.

మొదటి పేజీ తరువాయి..

సిగ్నల్ ఓవర్ షూటే కారణమా ?

మధ్య ఉంది. మామూలు ట్రాక్ అయితే 10 నుంచి 15 కిలోమీటర్ల వరకూ సిగ్నల్ ఉండదు. ఆటోమేటిక్‌లో ప్రతి అరకిలోమీటరుకూ సిగ్నల్ సిస్టం ఉంటుంది. ఈ కొత్త వ్యవస్థకు సంబంధించిన లోకోపైలట్లకు శిక్షణను అనుభవిజ్ఞులతో ఇప్పించాలి. ఇదేమీ వాల్తేరు రైల్వేలో జరగలేదన్నది బయటపడింది. పైగా ఇక్కడ సిగ్నల్ వ్యవస్థ పనిచేయడం లేదన్న సమాచారం రైలు అధికారులకు 29న ఉంది. ఆ విషయం క్షేత్రస్థాయి వరకూ వెళ్లిందా ? వెళ్తే తీసుకున్న జాగ్రత్తలేమిటి ? అన్న విషయాలపైనా చర్చ సాగుతోంది. ఒకవేళ సిగ్నల్ సిస్టం బాగోలేదన్నది తెలిసినా ఉదయం నుంచీ అన్ని రైళ్లూ ముందుకే వెళ్తున్నాయి కదా అన్న తలంపుతో రాయగడ పైలట్ (సిగ్నల్ చూపిస్తున్నా కూడా) క్రాస్ చేసి ఉండొచ్చు అనేది ఓ అభిప్రాయంగా వినిపిస్తోంది. ఏదేమైనా ఓవర్ షూట్ జరిగింది కాబట్టి ఘటనకు కారణాన్నే రైల్వే బోర్డుకు విచారణ అధికారులు సమర్పిస్తారు. ఇలాంటి సందర్భాల్లో ప్రమాదానికి లేదా సంఘటనకు దారితీసిన ప్రధాన, ప్రత్యేక పరిస్థితులను పరిగణలోకి తీసుకోరన్నది కంటకాపల్లి రైలు ఉదంతం ఫలితం త్వరలో మనముందు సాక్షాత్కరించనుంది.

హెటిరో పైపులైన్ పనులు ప్రారంభం

ఇప్పటికే పాత పైపులైన్ ఉంది. అయితే ఆ పైపులైన్ అంత ఉపయోగకరంగా లేదంటూ కంపెనీ యాజమాన్యం మూడు అడుగుల వైశాల్యంతో కొత్త పైపులైన్ ఏర్పాటుకు 2021 నవంబర్‌లో శ్రీకారం చుట్టింది. పైపులైన్లను భూమిలో పాతిపెట్టే పనులు చేపట్టారు. కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తే తమ జీవనోపాధి దెబ్బతింటుందని మత్స్యకారులు ఆందోళన బాట పట్టారు. పనులను అడ్డుకున్నారు. దీంతో కంపెనీ యాజమాన్యం వెనక్కి తగ్గి, వేసిన పైపులైన్‌ను తొలగించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తులో కూడా కొత్త పైపులైన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకూడదన్న డిమాండ్‌తో మత్స్యకారులు నాటి నుంచి నేటి వరకూ 700 రోజులపాటు ధర్నాను కొనసాగించారు. జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను మత్స్యకారులు ఆశ్రయించారు. కోర్టులో కేసు విచారణ ఉంది. ఇటువంటి నేపథ్యంలో కొత్త పైపులైన్ వేసుకునేందుకు అన్ని అనుమతులూ తమకు ఉన్నాయని కంపెనీ యాజమాన్యం మరలా పోలీసు బలగాల నడుమ పైపులైను పనులు ప్రారంభించింది.

జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు ఫిర్యాదు

హెటిరో కంపెనీ కొత్తగా వేస్తున్న పైపులైన్‌ను వ్యతిరేకిస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతున్న స్పందనలో కలెక్టర్ రవి సుభాష్, ఎస్‌పి మురళీకృష్ణలకు ఫిర్యాదు చేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, రాజయ్యపేట శాఖ కార్యదర్శి ఎం.మహేష్ బాబు తెలిపారు .

పోలీసు నిర్బంధాన్ని ఖండించండి : సిపిఎం

కంపెనీలో వాడే వ్యర్థ రసాయన జలాలను సముద్రంలోకి వదలడానికి పాత పైపులైన్ ఉంటుండగా మరలా భారీ పైపులైన్‌ను వేస్తున్నట్లు తెలిపారు. దీనిని నిరసిస్తూ రాజయ్యపేట గ్రామస్తులు 700 రోజులుగా రిలేదీక్షలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. వారి నిరసనను పట్టించుకోకుండా ప్రజాస్వామ్య హక్కులను ఖూనీచేస్తూ.. పోలీస్ నిర్బంధంతో గ్రామాన్ని చుట్టుముట్టి పైపులైన్ వేయడం దుర్మార్గమన్నారు. పాత పైపులైన్ వల్ల ఉపాధి కోల్పోయి.. వ్యాధుల బారినపడి అనేక మంది మరణించారని తెలిపారు. ప్రస్తుతం చాలా మంది కేన్సర్ వంటి వ్యాధుల బారిన పడి లక్షల రూపాయలు అప్పులు చేసి వైద్యం పొందుతున్నారన్నారు. తాజా పైపులైన్ వస్తే మత్స్యకారులు తీవ్రంగా ఉపాధి కోల్పోయి గ్రామాలు ఖాళీచేసి వెళ్లిపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2022 మార్చిలో ఎన్‌జిటి నియమించిన అత్యున్నత కమిటీ హెటిరో డ్రగ్స్ కంపెనీ, దాని పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రభావిత మత్స్యకారులతో మాట్లాడి విచారణ చేపట్టిందన్నారు. 2006 హెటిరో కంపెనీ ఉత్పత్తులు ప్రారంభించిన నాటి నుంచి ఏ విధమైన పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడిందో ఎత్తిచూపిందన్నారు. వేట నష్టపోయి, అనారోగ్యాల బారినపడి మరణించిన వారి వివరాలను నమోదుచేసి ఇంతటి ఘోరానికి పాల్పడినటువంటి హెటిరో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరిందని తెలిపారు. రూ.6 కోట్ల అపరాధ రుసుము విధించిన విషయాన్ని గుర్తుచేశారు. వీటిపై నేటికీ ప్రభుత్వాలు ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు వెంటనే స్పందించి మత్స్యకారుల జీవితాలను, కోర్టు కేసులను పరిగణనలోకి తీసుకుని కోర్టు కేసులు తేలేవరకు ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని పైపులైన్ వేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్పొరేట్‌కు ధీటుగా కెజిహెచ్‌లో సేవలు

తప్పకుండా సంతోషం వ్యక్తం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హెచ్‌పిసిఎల్ ఇడి వి.రత్నరాజ్ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఒ శ్రీనివాసరావు, ఎపిఎంఎస్ఐడిసి ఇఇ నాయుడు పాల్గొన్నారు.

105 మంది రైతు బజార్ కార్డుల రద్దు

సమర్పించాలని తెలిపారు. లేనిపక్షంలో రైతు బజారు కార్డు రద్దవుతుందని పేర్కొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2521.06 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIZAG AREA CELL NO- 8919239576

8న విద్యాసంస్థల బంద్‌కు మద్దతు

- వామపక్ష పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాల జెఎసి

అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఈ నెల 8న జరగనున్న విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష పార్టీలు, విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి మద్దతు తెలిపాయి. సోమవారం జగదాంబ దరి సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీలు, అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జెఎసి ఛైర్మన్, సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించిన నుంచి కూర్మన్నపాలెం ఆర్చి వద్ద దీక్షలు జరుగుతున్నాయన్నారు. దీనికి సంఘీభావంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరో దీక్షా శిబిరం కొనసాగుతోందన్నారు. ఆ పోరాటం ప్రారంభించి ఈ నెల 8 నాటికి వెయ్యి రోజులు పూర్తవుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి, యువజన సంఘాలు పిలుపు నిచ్చాయన్నారు. అశేష ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం వెయ్యి రోజులుగా పోరాడుతున్న కార్మికులకు, ప్రజలకు అభినందనలు తెలిపారు. 8న ఉదయం 10 గంటలకు ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద వున్న గురజాడ విగ్రహం చెంత మానవహారం నిర్వహించి, జివిఎంసి దీక్షా శిబిరం వరకు ప్రదర్శన చేపడతామన్నారు. ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంసిపిఐ నాయకులు కె.శంకరరావు, సిపిఐ ఎంఎల్ (ప్రజాపోరు) నాయకులు దేవా, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు భోగవిల్లి నాగభూషణం, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మన్మధరావు, జిఎస్‌కె.అచ్చుత రావు, ఎస్‌కె.రెహ్మాన్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి పి.లక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెఎం.శ్రీనివాస్, ఎం.సుబ్బారావు, యు.రాజు, టి.నూకరాజు, ప్రసాద్, రైతు సంఘం నాయకులు జి.నాయినబాబు, ఐద్వా నాయకులు బి.పద్మ, జి.ప్రియాంక, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు పాల్గొన్నారు.

దిశా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది ఆందోళన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న దిశ సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి 12 మాసాలుగా బకాయి ఉన్న జీతాలను తక్షణం చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో దిశా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది ఆందోళనకు దిగారు. స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ 2017 జూన్ నుంచి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం దిశ వన్ స్టాప్ సెంటర్‌లో 18 మంది వివిధ కేటగిరీల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సెలక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా కలెక్టర్ ఉన్నారన్నారు. ఏడేళ్ల క్రితం సఖి వన్ స్టాప్ సెంటర్‌లో చేరిన సిబ్బందికి అప్పట్లో ఎంత జీతం ఇస్తున్నారో.. ఇప్పుడు కూడా అదే జీతం ఇస్తున్నారని తెలిపారు. అది కూడా ఎప్పుడు బడ్జెట్ వస్తే అప్పుడు ఇస్తున్నారని తెలిపారు.

వారితో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వాలు పెంచుతున్న జీతాలు, ఇతర బెనిఫిట్లు వీరికి వర్తించడం లేదన్నారు. ప్రభుత్వాలు వీరిని కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించకపోవడం వల్ల ఏ జిఒలూ అమలు కావడం లేదని తెలిపారు.

ముదపాక రైతుల నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పెందుర్తి మండలం ముదపాక గ్రామంలో బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ల్యాండ్ పూలింగ్ ద్వారా తమ వద్ద తీసుకున్న డి-పట్టా భూములకు తక్షణం నష్టపరిహారం చెల్లించాలంటూ సోమవారం కలెక్టరేట్ ఎదుట మదపాక రైతులు నిరసన తెలిపారు. ఈ మేరకు స్పందనలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం రైతుల తరపున నీలాపు రమణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశం మేరకు తమ భూములను ఇచ్చినట్టు తెలిపారు. అయితే తమకు ఎటువంటి నష్టపరిహారాన్నీ ఇంతవరకూ చెల్లించలేదన్నారు. ఇది అన్యాయమని అన్నారు. భూమి కోల్పోయిన వారంతా దళితులలని తెలిపారు. తమ భూములను రామరాజు అనే వ్యక్తి కొంతమేర స్వాహా చేశారని, కొంత భూమి అమ్మకానికి పెట్టారని ఆరోపించారు.

మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు టెక్కలి.
OS.58/2021

Between: **కణితి కామరాజు**
--పిటిషనరు /వాది.
And: **కణితి గోవిందమ్మ వగైరాలు**
--రెస్పాండెంటి / ప్రతివాది.

To, **1. కణితి గోవిందమ్మ,** W/o లేటు నారాయణ రావు, వయస్సు 45 సం॥, స్వస్థలం, ప్రతాప విశ్వనాథపురంగ్రామం, పూండి పోస్టు, నందిగాం మండలం, శ్రీకాకుళం జిల్లా. **(D-1) ప్రస్తుత నివాసం :- C/o కణితి లావణ్య,** L/CT, CISF Unit, ASG., NAD Post, విశాఖ పట్నం. **2. కణితి లావణ్య,** D/o లేటు నారాయణరావు, వయస్సు 30 సం॥, R/o L/CT, CISF Unit, ASG., NAD Post, విశాఖపట్నం. **(D-2) 3. కణితి భాగ్యశ్రీ,** D/o లేటు నారాయణరావు, వయస్సు 28 సం॥ L/CT, CISF Unit, ASG., NAD Post, విశాఖపట్నం. **(D-3)**

పై నెంబరు గల దావాలో వాది వంశపారం పర్య ఆస్థిపై తన వాటా కోరుతూ మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి టెక్కలి కోర్టులో **OS.58/2021** నెంబరు గల దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో పై వ్యక్తులు అయిన మీరు **D1, D2,** మరియు **D3** అయి ఉన్నారు. అయితే **తేది 14-11-2023** న శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు మరియు మీ యొక్క వాదన దాఖలు చేయు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. ఆదినం అనగా **14-11-2023 న ఉదయం 10.30ని॥ లకు** మీరు గాని, మీ యొక్క న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదన శ్రీకోర్టు వారికి తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షములో వాదికి అనుకూలంగా మీకు వ్యతిరేకంగా శ్రీ కోర్టువారు డిక్రీ జారీచేయుదురు అని తెలియ చేయడమయినది.

టెక్కలి,
06.11.2023.
L. BALAKRISHNA
ADVOCATE,TEKKALI,
Cell : 9491817203.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయనది ఏమనగా నా క్లయింట్ అయిన విశాఖపట్నం బస్తీ, గాజువాక, పెదగంట్యాడ, సీతానగరం, డోరు నెంబరు 20-7-130 కాపురస్తులు, కణితి లేటు నూకరాజు గారి భార్య శ్రీమతి కణితి అప్పలనరసమ్మకి ఈ క్రింది షెడ్యూలు ఆస్థి డొక్క నాగమణి, ముప్పిడి భాగ్యలక్ష్మి గార్ల నుండి హక్కు విడుదల దస్తావేజు నెంబరు. 6004/2023 మూలంగా దాఖలు పడియున్నది. సదరు ఆస్థి యొక్క Link Documents (1) A Registered Sale Deed Dated 19-03-1980, Document No. **1380/1980** (2) A Registered Sale Deed Dated 19-03-1980, Document No. **1382/1980** నా క్లయింట్ విశాఖపట్నం బస్తీ, మర్రిపాలెం నుండి ద్వారకానగర్‌కు తే: 20-10-2023న మోటూరు బైకు మీద వెళ్తున్నప్పుడు కంచరపాలెంలో పోయినవి. కావున పై దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి అందజేయవలసిందిగా కోరుచున్నాము. అలా అందజేసిన వారికి తగిన పారితోషకం (బహుమతి) ఇవ్వబడును.

Site Measuring 102 Sq.Yards or 86.33 Sq.Meters, bearing D.No. 38-4-30, Municipal Assessment No. 1086245692, Plot Nos. 37 & 38, Covered by Survey No. 82 of Marripalem Village within the limits of GVMC.

A.MAHESH, Advocate,
Flat No. 302, Srilakshminarasimha Enclave,
Vepagunta, Visakhapatnam. Cell : 9290693052

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
గూడూరు(తిరుపతి జిల్లా)
H.M.O.P. NO.47 / 2023

బొట్ట శ్రీనివాసయాదవ్ .... పిటిషనర్
Vs
ఎ. స్వాతి ....రెస్పాండెంటు

To,
ఎ. స్వాతి, భర్త బొట్ట శ్రీనివాసయాదవ్,
తండ్రి సుబ్రమణ్యం నాయుడు, D.No. 45-43-23/C1, 3rd Floor, Plot No. C2 శ్రీనివాసనగర్,
అక్కాయపాళెం, నియర్ శ్రీసాయిబాబా గుడి రోడ్డు,
విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్.

పిటిషనర్ పై H.M.O.P. NO.47 / 2023 లో కోర్టు అందు విడాకులు కోరుచూ పిటిషన్ దాఖలు చేసినందున రెస్పాండెంటు నీ నోటీసు నిమిత్తం 2023 డిసెంబర్ నెల 4వ తేది ఉదయం 10.30గం॥లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా గానిపై కోర్టులో హాజరు కావలసినది. లేనియెడల సదరు విషయమై పై కోర్టు వారు నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియ జేయడమైనది.

ఇట్లు
యు. లక్షణ చారి,
కొండూరు హరిప్రసాద్., బి.ఎ.బి.ఎల్.,
పిటిషనర్ తరపున న్యాయవాదులు,
గూడూరు, తిరుపతి జిల్లా.
సెల్ : 9848217205, 9705054118

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P. No. 02 / 2023

పిటీషినర్ : శీరంరెడ్డి వెంకట సత్య అప్పలరాజ శేషాద్రి
రెస్పాండెంట్స్ : నిల్

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పబ్లిక్ నోటీస్

ఇందలి పిటీషనరు అయిన శీరంరెడ్డి వెంకట సత్యఅప్పలరాజ శేషాద్రిగారు, చనిపోయిన అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం, చిన గొలుగొండపేట కాపురస్తులు అయిన పైల అచ్చియ్యనాయుడు, పైల నాగరత్నం గార్లకు ముఖ్యవారసుడైయున్నాడు. పైల అచ్చియ్య నాయుడు తాలూక ఈ పిటీషను షెడ్యూలు దాఖలా ఎ.పి. గ్రామీణ వికాస్ బ్యాంక్, గునుపూడి బ్రాంచ్, నాతవరం మండలం వారి ఎస్.బి.అకౌంట్‌నెం. 73158594717రులో రూ. 4,65,396/- అక్షరాలా నాలుగు లక్షల అరవై అయిదు వేల మూడు వందల తొంబై ఆరు రూపాయలు రాబట్టు కొనుటకు గాను పై కోర్టులో పై పిటీషనర్‌కు Succession Certificate ఇప్పించమని పిటీషను దాఖలు చేసియున్నందున సదరు పిటీషనుపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు Claim పై ఉన్న యెడల **తే:17-11-2023దీన ఉదయం గం. 10-30ని॥లకు** పై కోర్టులో మీరు స్వయముగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిచో ఎటువంటి అభ్యంతరములు లేవని విచారించబడునని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

నర్సీపట్నం
తే:07-11-23
S.RAMU NAIDU Advocate,
Venkunaidu peta, 2nd Lane,
Narsipatnam (Town)
Anakapalli District.
Cell : 9849534122

బోరు ప్రారంభం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని వికె.పాలెం పంచాయతీ పరిధి అయ్యప్ప స్వామి పీఠం సమీపంలో రూ.లక్ష మండల పరిషత్ నిధులతో ఏర్పాటుచేసిన బోరును స్థానిక ఎంపిపి కె.రాంబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ బోరు వల్ల సమీపంలో ఉన్న నివాసితులతోపాటు పశువులపాకలు ఉన్న వారికి, మద్ది నుంచి జామి వెళ్లే వారికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. గతంలో ఉన్న బోరు పూర్తిగా పాడవడంతో కొత్తగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.సన్యాసినాయుడు, బి.కృష్ణ, ఆర్.ముత్యాల నాయుడు, ఎన్.సన్యాసప్పడు, బోని అప్పన్న, బోని అప్పలనాయుడు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను సోమవారం బీహార్ గవర్నర్ రాజేంద్రవిశ్వనాథ్, సీనియర్ ఐఎఎస్ అధికారి యువరాజు వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి సాధరంగా స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయం లోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారిని ఇఒ సాలువతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి -పిఎం పాలెం : పిఎం.పాలెం సబ్‌స్టేషన్ పరిధి 11కెవి పెప్సీ ఫీడర్ మరమత్తులు నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇఇ మండల అప్పలనాయుడు తెలిపారు. 45వ సచివాలయం పరిధిలోని బాబానగర్, విజేత సూపర్ మార్కెట్, కార్ షెడ్డు ఏరియా తదితర ప్రాంతాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ఆర్ఎంపి క్లినిక్‌పై దౌర్జన్యం తగదు

ప్రజాశక్తి- ఆనందపురం : ప్రకాశం జిల్లా కనిగిరి మండలం కంచర్లవారిపల్లిలో ఆర్ఎంపి వైద్యుడు గదిని, సామాగ్రిని తగులబెట్టడాన్ని నిరసిస్తూ ఆనందపురం మండలం వేములవలస కూడలిలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ అధ్యక్షుడు జంగం జోషి ఆధ్వర్యాన ఆర్ఎంపి వైద్యులు నిరసన తెలిపారు. రోడ్డుపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఆర్ఎంపి వైద్యుడు నష్టపోయిన సామగ్రికి పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుల మండల అధ్యక్షులు పోతిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కెవిఎన్.రావు, ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు, పచ్చపులుసు కనకారావు, గొట్టుముక్కల రఘు, కాంచన దేవి, రాధిక, వాసు, పడాల వినోద్, శివ, పాల్గొన్నారు.

ఆక్రమణల నుంచి చెరువును కాపాడండి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో వార్డు పరిధిలో ఉన్న చిట్టివలస పెద్ద చెరువును ఆక్రమణల నుంచి కాపాడాలని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి పిట్ట సురేష్ సోమవారం వినతిపత్రం అందజేశారు. 36.40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించి నీటి పారుదల శాఖ నుంచి జివిఎంసికి అప్పగించారని తెలిపారు. ఆక్రమణలను తొలగించి, భవిష్యత్తులో కూడా ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సచివాలయ సిబ్బందిని అడ్డుకున్న ఒటిఎస్ బాధితులు

ప్రజాశక్తి - ఆరిలోవ : వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఒటిఎస్) కింద ఇంటి పట్టాల కోసం గతంలో రూ.20 వేలు చొప్పున వసూలు చేసి ఇంతవరకు పట్టాలు ఇవ్వకపోవడంతో బాధితులు సచివాలయ సిబ్బందిని కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆరిలోవ కాలనీ, శివాజీనగర్ వద్ద ఉన్న సచివాలయం వద్ద సోమవారం బాధితులు నిరసన తెలిపారు. వన్ టైం సెటిల్ మెంట్ అంటూ 12 మంది లబ్ధిదారుల నుంచి రూ.20 వేలు చొప్పున కట్టించుకొని మూడేళ్లయినా ఇంతవరకు పట్టా ఇవ్వలేదని బాధితులు వాపోయారు. ఈ విషయమై గత కొన్ని నెలలుగా వార్డు కార్పొరేటర్‌ను, సచివాలయ సిబ్బందిని వేడుకున్నా ఎటువంటి స్పందనలేదన్నారు. తమకు పట్టా అయినా ఇవ్వాలి, లేదంటే కట్టిన డబ్బులైనా ఇవ్వాలని సచివాలయాన్ని తెరవనివ్వకుండా అడ్డంగా కూర్చున్నారు. దీంతో ఈ విషయాన్ని తహశీల్దార్ దృష్టికి సచివాలయ సిబ్బంది తీసుకెళ్లారు. సమస్య పరిష్కరిస్తామని నచ్చ చెప్పడంతో బాధితులు నిరసనను విరమించుకున్నారు.

సచివాలయం సిబ్బందిని కార్యాలయంలోకి వెళ్లనీయకుండా అడ్డుకొని నిరసన తెలుపుతున్న ఒటిఎస్ బాధితులు

ఘనంగా మొల్లి హేమలత జన్మదిన వేడుకలు



హేమలతకు కేక్ తినిపిస్తున్న గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 5వ వార్డు పరిధి శివశక్తినగర్‌లోని టిడిపి కార్యాలయంలో వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ హేమలత జీవితంలో మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భీమిలి నియోజకవర్గం రెండు శాసనసభ స్థానాలు అవుతుందని, ఆ క్రమంలో స్త్రీలు ప్రత్యేక కోటాలో శాసనసభకు వెళ్లే అవకాశం ఉంటుందని, మహిళలు తయారుగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో జనసేన-టిడిపి బ్రహ్మాండమైన మెజారిటీతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జివిఎంసి టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు పిళ్లా మంగమ్మ, సేనాపతి శంకరరావు, బళ్ళ శ్రీనివాసరావు, పివి.నరసింహం, భీమిలి తెలుగుదేశం ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, వైసిపి నాయకులు విజయ్‌బాబు, వెంకటరావు, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని హేమలతకు శుభాకాంక్షలు తెలిపారు.

జిమ్సర్ ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -తగరపువలస : ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్ట్, ఎంవివిఎస్.మూర్తి ట్రస్ట్, రుషికొండ జిమ్సర్ గీతం దంత వైద్య కళాశాల ఆధ్వర్యాన భీమిలి మండలం తాళ్ళవలసలో సోమవారం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు ప్రారంభించారు. చెవి, ముక్కు, గొంతు, దంత, ఎముకలు, నేత్ర వైద్య పరీక్షలతో పాటు బిపి, సుగర్ పరీక్షలు చేశారు. దాదాపు 12 విభాగాలకు చెందిన వైద్య నిపుణులు కృష్ణచైతన్య, పావని, యోగి, హరిదీప్, గీతిక, ఆదిత్య, సమీరా, వీరేంద్ర తదితరులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు డిఎఎన్.రాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పతివాడ రాంబాబు, పార్టీ నాయకులు యరబాల అనిల్ ప్రసాద్, సంకురుభుక్త ప్రకాష్, పాసి త్రినాధ్‌కుమార్, ఎంపిటిసి కోరాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వెల్లంకిని అభివృద్ధి చేయాలని వినతి



ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న వెల్లంకి గ్రామస్తులు

ప్రజాశక్తి -ఆనందపురం : సంసద్ ఆదర్శ గ్రామ యోజన విలేజ్‌గా గుర్తించి, దత్తత తీసుకున్న ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయాలని ఎంపీ ఎంవివి.సత్యనారాయణకు సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు సోమవారం వినతిపత్రం అందించారు. వెల్లంకి పంచాయతీని ఎంపీ దత్తతతీసుకున్నందుకు ముందుగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధిలో భాగంగా కావలసిన నిధులు, కొన్ని ముఖ్యమైన అంశాల గురించి వినతి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంచరాపు శ్రీను, ఎంపిటిసి అప్పలనాయుడు, కారర వెంకటరమణ, పిన్నింటి వెంకటరమణ, పడాల రాము, చంద్రమౌళి, అప్పలరెడ్డి, బుల్లి రెడ్డి, సత్యం, గొలగాని గోవింద తదితరులు పాల్గొన్నారు.

'వైసిపి పాలనలో దళితులకు సముచిత స్థానం'

ప్రజాశక్తి -మధురవాడ : వైసిపి పాలనలో దళితులకు సముచిత స్థానం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పిస్తున్నారని వైసిపి ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌ఛార్జి అల్లంపల్లి రాజబాబు చెప్పారు. ఎండాడలోని వైసిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసిపి నుంచి దళితులు రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీకి చెందిన ఆరేటి మహేష్ వ్యాఖ్యానించడాన్ని తప్పు పట్టారు. ఏయూలో చదువు కోసం వచ్చిన మహేష్ దళిత నాయకుడిగా ఎదిగి దళితులనే విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, కెవి.శశికళ, డాక్టర్ బంగారయ్య, ఎస్‌సి విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆటో నుండి జారిపడి మహిళ మృతి

ప్రజాశక్తి-మాడుగుల: ఆటో నుండి జారి పడిన మహిళ మృతి చెందింది. సోమవారం మాడుగుల లోని తమ బంధువుల ఇంటికి భర్తతో కలిసి ఆటోలో ప్రయాణిస్తుంది. మండలంలోని పొంగలి పాక గ్రామానికి చెందిన నాయిన సర్వ (45) ఘాట్ రోడ్ నుండి మాడుగుల ప్రధాన రహదారిలో ఆటో నుండి జారి రోడ్డుపై పడటంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. ఆమె భర్త నాయన ఈశ్వరరావు హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది.

గుణాత్మక విద్యనందించాలి

ప్రజాశక్తి-భీమునిపట్నం : ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో గుణాత్మక విద్యనందించాలని విద్యా శాఖ జోన్-1 జాయింట్ డైరెక్టర్ ఎం.జ్యోతికుమారి సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు, రిసోర్స్ పర్సన్లకు సూచించారు. స్థానిక ప్రభుత్వ డైట్‌లో జిల్లా స్థాయి స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ల రెండ్రోజుల శిక్షణ తరగతులను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ తరగతుల ద్వారా నేర్చుకున్న అంశాలను సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని రిసోర్స్ పర్సన్లకు స్పష్టం చేశారు. అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచడానికి తగిన కృత్యాలతో అవగాహన కల్పించాలని కోరారు. డైట్ ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఇఒ ఎల్.చంద్రకళ, డిప్యూటీ డిఇఒ ఎ.గౌరీశంకరరావు, బి.శ్రీనివాసరావు, జి.రవి, జె.మాధవి, పి.హారిణి, గిరిబాబు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి ద్వారా చిన్న వాహనాలకే అనుమతి

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని పోలీసులు ఆంక్షలు విధించారు. నాలుగు చక్రాలు దాటిన వాహనాలు అండర్ బ్రిడ్జి ద్వారా రాకపోకలు సాగించకూడదని ట్రాఫిక్ సిఐ సిహెచ్.వెంకటరావు స్పష్టంచేశారు. ద్విచక్రవాహనాలు, మూడు చక్రాల ఆటోలకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓ సూపర్ మార్కెట్‌కు వచ్చిపోయేవారితో పాటు భారీ వాహనాల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండటంతో ఈ నియంత్రణ చేపట్టామని తెలిపారు. ఎస్ఐ మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలి

ప్రజాశక్తి -తగరపువలస : కుట్టు శిక్షణలో నైపుణ్యం పెంచుకుని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని దివీస్ జనరల్ మేనేజర్ ఎంఎస్ఎన్.రావు గ్రామీణ ప్రాంత మహిళలకు సూచించారు. భీమిలి మండలం చిప్పాడ దివీస్ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో 35 మంది మహిళలతో ఏడో బ్యాచ్ టైలరింగ్ కోర్సును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్నవరం, పెదనాగమయ్యపాలెం, చిప్పాడ, మూలకుద్దు గ్రామాల మహిళలకు ఇదివరకే జ్యూట్ బ్యాగ్, మగ్గం, బ్యూటిఫికేషన్, కంప్యూటర్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్, ట్రైనర్ సుధ, సిఎస్ఆర్ ప్రతినిధులు ఎ.శ్రీనివాసరావు, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐలో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి -తగరపువలస : సంగివలస ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన 5నెలల గర్భిణికి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఆసుపత్రి డీన్ డాక్టర్ సుధాకర్ సోమవారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సంబంధిత గర్భిణికి ఆకస్మికంగా పక్ష వాతం వచ్చి ముఖం, చెయి పనిచేయడం మానేశాయి. ఆమె కుటుంబ సభ్యులు తమ ఆసుపత్రిలో చేర్పించారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ సౌమ్య ఆధ్వర్యాన చికిత్స చేశారు. గుండెలోని కవాటాలు పూర్తిగా మూసుకుపోవడం వల్ల పక్ష వాతం వచ్చిందని గుర్తించారు. కార్డియాలజీ వైద్యులు జి.సుజిత్, సురేష్ మూసుకు పోయిన గుండె కవాటాలను, బెలూన్ ఏంజియో ప్లాస్ట్ ద్వారా తెరిచారు. దీంతో ఆమె ఉపశమనం పొందింది. ప్రసవ సమయంలో ప్రసవం కష్టమైనప్పటికీ వైద్యులు ఉమ, యూన్నీరాణి పర్యవేక్షణలో కాన్పు చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. వైద్యులను, సిబ్బందిని డీన్ డాక్టర్ పివి సుధాకర్, సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి శాస్త్రి అభినందించారు. శస్త్ర చికిత్సను ఆరోగ్య శ్రీ పథకం కింద చేసినట్లు డాక్టర్ సుజాతా రత్నకుమారి తెలిపారు.

శాస్త్ర విజ్ఞాన రంగంలో పరిశోధనలు

ప్రజాశక్తి -మధురవాడ : నోబుల్ బహుమతి గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకొని శాస్త్ర విజ్ఞాన రంగంలో పరిశోధనలు జరపాలని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పిలుపునిచ్చారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ విశాఖ శాఖ సోమవారం నిర్వహించిన 2023 నోబుల్ బహుమతి శాస్త్రవేత్తల విశిష్టత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

మహా దీక్షను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -గాజువాక, ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ కార్మికులు చేపట్టిన దీక్ష ఈ నెల 8వ తేదీకి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా చేపట్టే మహాదీక్షను జయప్రదం చేయాలని అఖిలపక్ష యూనియన్ల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్లాంట్ బిసి గేటు వద్ద కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, మహా దీక్షలో ఉక్కు కార్మికులు, కుటుంబ సభ్యులతో సహ హాజరై జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుకు దారాదత్తం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. ఉక్కు కర్మాగారం ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని ప్రకటన వచ్చేంత వరకు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శాశ్వత ఉపాధి కోసం ఉక్కు నిర్వాసితులు పోరాటాలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు జె.అయోధ్యరామ్, డి.ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు, వరసాల శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, యు.రామస్వామి, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

998వ రోజుకు దీక్షలు

ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు ఈ నెల 8వ తేదీకి 1000 రోజులకు చేరుకుంటున్న నేపథ్యంలో ఏర్పాటుచేసే కార్యక్రమాల్లో కార్మికులు, అధికారులు, నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 998వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎల్‌ఎం, ఎస్‌బిఎం విభాగాల కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ, సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా గాజువాక వచ్చిన వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కలిసి స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రధానపాత్ర పోషించి ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి నరేంద్ర, ఎం.త్రినాథ్, కె.భాస్కర్, పి.సీతారామరాజు, ఎల్‌వి.రమణ, ఎ.రాము, డి.సత్యనారాయణ, బి.నాగరాజు, మంగ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బిసి గేటు వద్ద ప్రచారం నిర్వహిస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

గాజువాక అభివృద్ధికి కృషి : నాగిరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక నియోజకవర్గంలో రూ.7 కోట్లతో రోడ్లు, కాలువలు, పార్కులు, మంచినీటి పైప్ లైన్లు అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చెప్పారు. సోమవారం గాజువాకలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న హౌస్ కమిటీ సమస్య పరిష్కరించానని చెప్పారు. కొత్తగా రిజిస్ట్రేషన్ అయిన వారందరికీ త్వరలో పట్టాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. భూములు కోల్పోయిన ఎపిఐఐసి నిర్వాసితులకు త్వరలో పట్టాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గాజువాక నియోజకవర్గంలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలు అందజేశామని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, వార్డు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ రుచిత

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి- ములగాడ : జివిఎంసి ఉన్నత పాఠశాలలో శంకర్ ఫౌండేషన్, ఎల్ అండ్ టి సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎల్ అండ్ టి జనరల్ మేనేజర్ శ్రీవాస్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్ అండ్ టి సిఎస్ఆర్ నిధులతో శంకర్ ఫౌండేషన్ సహకారంతో నాలుగు రోజుల పాటు 1130 విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు చేపట్టినట్లు తెలిపారు. అంధత్వాన్ని దూరం చేయడంలో శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం అవసరమైన మందులు, కళ్లద్దాలు ఉచితంగా అందజేశారు. ఈ శిబిరంలో సిఎస్ఆర్ డిజిఎం శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఆర్‌కె.రావు, డాక్టర్ రుచిత, డిజిఎం వి.రమేష్‌కుమార్, సీనియర్ మేనేజర్ ఎన్.అప్పలరాజు, హెచ్ఎం అరుణకుమారి పాల్గొన్నారు.

అగనంపూడి సమస్యలను పరిష్కరించరూ..

ప్రజాశక్తి -గాజువాక : అగనంపూడిలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలానికి ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సోమవారం వినతిపత్రం అందజేశారు. దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి అగనంపూడి సిగ్నల్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయాలని, దిబ్బపాలెం మెయిన్ రోడ్డు బొర్రమాంబ ఆలయం పక్కన వేసిన పైపులను తొలగించాలని, స్థానిక సచివాలయంలో ఫ్లెక్సీ బోర్డులను వార్డు నెంబర్లతో ఏర్పాటుచేయాలని, అగనంపూడి ప్రాంతంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని, శ్మశానంలో కేర్ టేకర్‌ని నియమించాలని, సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

పంచ గ్రామాల భూ సమస్యపై వినతి

ప్రజాశక్తి-సింహాచలం : పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా గాజువాకలో జరిగిన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డికి సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా రైతు సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లగా సాగుతున్న పంచ గ్రామాల భూ సమస్యకు వైసిపి ప్రభుత్వం కమిటీ వేసి నాలుగున్నరేళ్లు అయినా పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 1996 పట్టాను రద్దు చేయడం ద్వారా సమస్య పరిష్కారమవుతుందని వివరించారు. సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచ గ్రామాల భూ సమస్య బాధితులు, స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు వెంకటేశ్వరరావు, ఆనంద్‌కుమార్, సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం కార్యదర్శి టివి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

వైవి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న కృష్ణంరాజు తదితరులు

పెందుర్తిలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని వినతి

ఎంపీ సత్యవతికి వినతిపత్రం అందిస్తున్న అపార్ట్‌మెంట్‌వాసులు

ప్రజాశక్తి-పెందుర్తి: పెందుర్తి రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇప్పించేలా కృషిచేయాలని కోరుతూ అనకాపల్లి ఎంపీ సత్యవతికి రాయల్ కెసిఆర్ అపార్ట్‌మెంట్ వాసులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్.పూర్ణచంద్రరావు, సభ్యులు గౌరి మాట్లాడుతూ, పెందుర్తిలో రైల్వేస్టేషన్ ఏర్పాటుచేసి సుమారు 60 సంవత్సరాలు దాటినా నేటికీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఆపకపోవడం బాధాకరమన్నారు. రైలు ప్రయాణం చేయాలంటే సుమారు 20 కిలోమీటర్ దూరంలో ఉన్న విశాఖ వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు, ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించి ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ ఆగేలా చర్యలు చేపట్టాలని కోరారు. వైసిపి నాయకులు దాడి రమణచిట్టి, డి.ఉమేశ్వరరావు సహకారంతో ఎంపీని అపార్ట్‌మెంట్ వాసులు కలిశారు.

నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో 'శ్రీచైతన్య' ప్రతిభ

ప్రజాశక్తి -కరాస : జివిఎంసి 52వ వార్డు పరిధి ఎన్ఎడి శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లెవెల్-1 ఒలింపియాడ్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్కూల్ అభినందన సభలో ప్రిన్సిపల్ జె.మహేష్ మాట్లాడుతూ, గణితంలో 49 మంది విద్యార్థులు, భౌతిక శాస్త్రంలో 40 మంది, రసాయన శాస్త్రంలో 50 మంది మొత్తం 139 మంది విద్యార్థులు లెవెల్ -2కు అర్హత సాధించారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల విశాఖపట్నం రీజనల్ ఇంఛార్జి అహ్మద్ అలీ మాట్లాడుతూ అత్యుత్తమ బోధన, మంచి కరికులం పోటీ పరీక్షలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అగ్రస్థానం లో నిలబడడానికి దోహదం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ టి.సురేష్, సీ బ్యాచ్ ఇంఛార్జి బి.సాంబయ్య, ఎస్.బ్యాచ్ ఇంఛార్జి పి.లక్ష్మి మాధవి, ఐజాక్ డానియల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో హెల్ప్ డెస్క్

ప్రజాశక్తి-సీతమ్మధార : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో జరిగిన కంటి వెలుగు శిబిరాల్లో గుర్తించిన సుమారు 1600 మంది కాటరాక్ట్ కేసులు, 500 మంది ఇతర రిఫరల్ కేసులకు సత్వర వైద్యం అందించేందుకు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను, ప్రత్యేక అవుట్ పేషెంట్ విభాగాన్ని ఏర్పాటుచేశామని ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.విశ్వమిత్ర తెలిపారు. ఈ ప్రత్యేక విభాగంలో రిఫరల్ చేయబడిన రోగులను ప్రత్యేకంగా వైద్యులు తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. ఆపరేషన్ అవసరమైన వారికి ప్రత్యేక బ్లాక్‌ను, గ్లకోమా, రెటీనా, మెల్లకన్ను తదితరాలకు ప్రత్యేక స్పెషాలిటీ క్లినిక్‌లో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కళ్లద్దాలు అవసరమైన వారికి ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

పరీక్షిస్తున్న విశ్వమిత్ర

విశాఖ అభివృద్ధి చంద్రబాబుకు ఇష్టంలేదు

ప్రజాశక్తి -గాజువాక : వైజాగ్‌ను రాజధాని చేయడం అంటే విశాఖ అభివృద్ధేనని, అది చంద్రబాబుకు ఇష్టం లేదని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా సోమవారం పాత గాజువాకలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు వ్యాపారాలు మాత్రం విశాఖలో జరగాలి కానీ రాజధాని మాత్రం వద్ద అంటారని ఎద్దేవాచేశారు. హైదరాబాద్‌లో నివాసముండి ఆంధ్రాలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగున్నర సంవత్సరాలుగా స్వచ్ఛమైన పాలన ప్రజలకు అందుతుందన్నారు. ఒక్క అవినీతిపై కూడా చంద్రబాబు మాట్లాడడానికి అవకాశం లేకుండా ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే విద్య, ఆరోగ్యం, గృహ సదుపాయం ఉండాలనే ఉద్దేశంతో వాటిని ముఖ్యమంత్రి అమలు చేశారన్నారు. గాజువాకలో త్వరలో గురుకుల పాఠశాల ఏర్పాటు కానున్నట్లు తెలిపారు.

పశుసంవర్ధక శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ, గాజువాకలో 20 వేల మంది మత్స్యకారులు ఉన్నారని, వారికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా ఏమి చేశారని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో కూర్మన్నపాలెంలో జరిగిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వైసిపిపై పోరాటం చేస్తామని డెడ్‌లైన్ విధించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉందన్న విషయం కూడా తెలియదని ఎద్దేవాచేశారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

ఖాళీ అయిన కుర్చీలు..

మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రసంగం ముగిసిన వెంటనే చాలామంది మహిళలు సభా ప్రాంగణం నుంచి నిష్క్రమించారు. సభ ముగిసే సమయానికి కిలోమీటర్ వరకు కుర్చీలు ఖాళీగా కనిపించాయి.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

'న్యూస్ క్లిక్' అక్రమ కేసు ఎఫ్ఐఆర్ పత్రాల దహనం

ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేస్తున్న కార్మిక, రైతుసంఘం నేతలు

ప్రజాశక్తి -అనకాపల్లి : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వెయ్యిరోజుల పోరాటం, న్యూస్ క్లిక్ పోర్టల్‌పై బిజెపి ప్రభుత్వ నిర్బంధం, అక్రమ కేసులను నిరసిస్తూ స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ అంబేద్కర్ స్థూపం వద్ద సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. న్యూస్‌క్లిక్‌పై పెట్టిన అక్రమ కేసు ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత కార్మిక,ప్రజా రైతు వ్యతిరేక విధానాల్లో భాగంగానే విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తాం దని మండిపడ్డారు. వెయ్యి రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. ఢిల్లీ నడిబొడ్డున సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటాన్ని బలపరిచిన న్యూస్‌క్లిక్ యాజమాన్యం, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులపై అక్రమంగా దేశద్రోహం నేరం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛపైనా, కార్మిక రైతు పోరాటాలపైనా బిజెపి ప్రభుత్వం దాడి చేసి అణిచివేయాలని చూస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, ప్రజలు నిరసనలు చేపడుతున్నారన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు అధ్యక్షతన నిర్వహించిన నిరసనలో ఎఐటియుసి జిల్లా కన్వీనర్ వై.ఎన్. భద్రం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గండి నాయనబాబు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కోకన్వీనర్, రైతుస్వరాజ్య వేదిక నాయకులు బాలు గాడి, కోరిబిల్లి శంకరరావు మాట్లాడారు. ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు కోన లక్ష్మణ, గంటా శ్రీరామ్, ఆళ్ల మహేశ్వరరావు పాల్గొన్నారు.

కె. కోటపాడు: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆల్ ఇండియా కిసాన్‌సభ, న్యూస్ క్లిక్‌పై అక్రమ కేసులు బనాయించి, ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని ఎం.కోడూరులో సోమవారం నిరసన చేపట్టారు. ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎర్ర దేవుడు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ, దాడులకు పాల్పడుతోందన్నారు. ఏపి రైతు సంఘం నేత వనము సూర్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించి, బాధిత రైతులు, కూలీలను ఆదుకోవాలన్నారు. కేంద్రం అడుగులకు మడుగులొత్తు తున్న రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో రంగల గోపి పాల్గొన్నారు.

కె.కోటపాడులో ఎఫ్ఐఆర్ నకళ్లను దగ్ధం చేస్తున్న సిపిఎం నేతలు

8న విద్యాసంస్థల బంద్

పాఠశాల యాజమాన్యాలకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విజ్ఞప్తి

విజ్ఞప్తి పత్రాలను అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 8న తలపెట్టిన కెజి టూ పిజి విద్యాసంస్థల బంద్‌లో విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నేతలు కోరారు. సోమవారం పలు విద్యాసంస్థలకు వెళ్లి యాజమాన్యాలను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా విశాఖ పబ్లిక్ స్కూల్, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల, అచ్యుతా డిగ్రీ కళాశాల, రవీంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్, తదితర విద్యా సంస్థల ప్రతినిధులకు వినతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ అధ్యక్షులు ఎం.రమణ, సిహెచ్.శివాజీ లు మాట్లాడుతూ ఆంధ్రుల పోరాట ఫలితంగా స్థాపించబడిన విశాఖ ఉక్కును పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ కె.సోమునాయుడు ,ఆర్ అరుణ్,బి లక్ష్మణ్, కె. ప్రసాదు డి బాల, ఎం నవీన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -అనకాపల్లి : రహదారి విస్తరణ నేపథ్యంలో పట్టణంలో పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మళ్ల వీధి, అగ్నిమాపక శాఖ కార్యాలయం, వేల్పుల వీధి, శాఖ వీధి, పార్కు సెంటర్, నరసింగరావుపేట, ఉడ్ పేట, పాత బర్మా కాలనీ, చవితిన వీధి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

పంచాయతీలో అవకతవకలపై ఫిర్యాదు

ప్రజాశక్తి- మునగపాక రూరల్: మండలంలోని ఉమ్మలాడ గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవకతవకలపై జనసేన నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనసేన మండల ఉపాధ్యక్షుడు మొల్లేటి ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ అనారోగ్యం కారణంగా ఏడాదిగా విధులకు దూరంగా ఉన్నారని, దీంతో పంచాయతీలో బిల్లులు, ఇతరత్రా సర్పంచ్ చేయాల్సిన సంతకాలు ఫోర్జరీ చేసి వాడుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. దీనిపై విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, కార్యదర్శి చంద్రమోహన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పల్లి నరసింహారావు, కార్యదర్శి కరోతి వాసు ,మూర్తి పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆయా నియామక పత్రం అందజేత

అంగన్వాడీ ఆయా నియామక పత్రం అందజేస్తున్న సర్పంచ్ నాని

ప్రజాశక్తి - బుచ్చయ్య పేట : మండలంలోని రాజాం అంగన్వాడీ సెంటర్ 2హెల్పర్‌గా ఆకుల చిన బుజ్జిని ఎంపిక చేశారు. సిడిపిఒ ఉషారాణి జారీ చేసిన నియామక ఉత్తర్వులను సోమవారం స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మరిసా నాని అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు ఆకుల నాగేశ్వరరావు, సుందరపు మోహన్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపికి గుణపాఠం తప్పదు

మాట్లాడుతున్న పివిజి కుమార్

ప్రజాశక్తి- దేవరాపల్లి : పేదోడి కడుపునింపే అన్నా క్యాంటీన్‌లు మూసేసిన వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిజి కుమార్ అన్నారు ఆదివారం దేవరాపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికీ వెళ్లి టిడిపి మేనిఫెస్టో సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. మహాశక్తి పథకాలకు పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, మండల పార్టీ సెక్రటరీ శరకన సూర్యనారాయణ, గుల్లిపల్లి అర్జునరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్లి దేముల్లు, గవిరెడ్డి దేముల్లు (సింహ) బాబ్జీ, మాజీ జెడ్‌పిటిసి పోతల పాత్రు నాయుడు, చల్లా నానాజీ, కర్రి నాయుడు, బండారు రామారావు, జురెడ్డి రాము, కిమిడి నాగేశ్వరరావు, వెంకటరావు, గట్రెడ్డి కొండలరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న లాఫింగ్ క్లబ్ కార్యక్రమాలు

ప్రజాశక్తి- అనకాపల్లి : లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు విన్నకోట బుచ్చిరాజు ఆధ్వర్యంలో గవరపాలెం దిబ్బవీధి కొబ్బరితోటలో నిర్వహించిన వినోద కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనకాపల్లికి చెందిన బాలనటి సోహనీనాథ్ దుర్యోధనుడు ఏకపాత్రాభినయం, అనంతరం జాస్పిన్ ఆర్ట్ కల్చర్ విశాఖపట్నం వారిచే వాయిదాల పెళ్లి నాటిక హాస్య ప్రియులందరినీ అలరించిందనిలాఫింగ్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు దాడి వాసు, బొడ్డేడ మురళి తెలిపారు అనంతరం కార్యక్రమం ముఖ్య ప్రోత్సాహకులు కాండ్రేగుల శ్రీరామ్ చేతుల మీదుగా సోహనీ నాథ్, వాయిదాల పెళ్లి నాటిక బందాన్ని, స్టేజ్ అలంకరణ ప్రోత్సాహకులు ఆళ్ల సంతోష్ కుమార్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మళ్ళ సురేంద్ర, బివిఎంకె.జోగినాయుడు, బుద్ద సత్యనారాయణ, బుద్ద శ్రీనివాసరావు, ఉద్దగిరి శ్రీనివాసరావు, దాడి స్వామినాయుడు, బొడ్డేడ రాజేష్, బుద్ద ప్రవీణ్, బుద్ద శ్రీనివాసరావు, దవన్ పాల్గొన్నారు.

కురిసింది వాన!

ప్రజాశక్తి- కశింకోట : మండలంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో జోరు వాన కురిసింది. తాళ్లపాలెం వారపుసంతలో అమ్మకం దారులు, కొనుగోలు దారులు ఇబ్బందులు పడ్డారు. వర్షాలు లేక సాగునీటికి అల్లాడుతున్న వరిపైర్లకు ఈ వర్షం మేలు చేస్తుందని రైతులు అంటున్నారు.

రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - పరవాడ: మండలంలోని చెరువులు, కాలువలు, గెడ్డలు పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తానం గ్రామంలో సిపిఎం నేతలు, రైతులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఫార్మాసిటీ డెవలపర్‌గా ఉన్న రాంకీ యాజమాన్యం పరిసర నిర్వాసిత గ్రామాల్లో కాలుష్యాన్ని నింపుతూ, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతోందన్నారు. పర్యావరణ నిబంధనలు, చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రాంకీ ఆగడాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో సిపిఎం కేసు వేసిందన్నారు. గ్రీన్‌బెల్ట్ , బఫర్ జోన్ నిబంధనలు ఉల్లంగించి తానాం గ్రామాన్ని ఆనుకొని చెరువు తవ్వకాలు చేపట్టి, రసాయన వ్యర్థాలను విడిచిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ఉద్యోగుల భద్రతకు రాంకీ యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్రి. సన్యాసిరావు, రంగాళి అప్పారావు, ఎం అప్పలనాయుడు, వర్రి భవాని, వి. అచ్చమ్మ, గొరుపూడి అప్పలనాయుడు, పైలా రామునాయుడు పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలపై ఆందోళనకు తరలిరండి

భోజన కార్మికులతో మాట్లాడుతున్న వరలక్ష్మి

ప్రజాశక్తి- రాంబిల్లి : భోజన కార్మికుల సమస్యలపై వచ్చేనెలలో చలో విజయవాడ ఆందోళన చేపట్టనున్నామని, దీనిలో పాల్గొని జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు, గూనూరు వరలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలను విలీనం చేయడం వల్ల అనేక మంది భోజన కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఉన్న పాఠశాలల్లో కార్మికులపై అదనపు పనిభారం పడిందన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వలేదని, కొన్ని గ్రామాలలో వంటగదులు లేకపోవడంతో ఇళ్ల వద్దే వంట చేసి తెచ్చి వడ్డిస్తున్నామని భోజన కార్మికులు విన్నవించారు. దీనిపై ప్రభుత్వానికి జిల్లా అధికారులకు మండల అధికారులకు, పలుమార్లు మా సమస్యలు చెప్పిన, గోడు వినే నాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేవుడు నాయుడు పాల్గొన్నారు

ఉత్తరాంధ్రకు వైసిపి ఒరగబెట్టిందేమిటో..?

ప్రజాశక్తి- దేవరాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం ఉత్తరాంధ్రకు ఏం ఒరగబెట్టిందో చెప్పాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న ప్రశ్నించారు. సోమవారం మాట్లాడుతూ, మూడు రాజధానుల అంశాన్ని ముందుకు తెచ్చి, విశాఖను ఉద్ధరిస్తామన్న ప్రకటనలే తప్ప చేసిందేమీ లేదన్నారు. రుషికొండను బోడిగుండు చేశారని, బీచ్‌రోడ్డులోని 14ఎకరాలతోపాటు దసపల్లా భూములను ఆనుయాయులకు ధారదత్తం చేశారని ఆరోపించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి న్యాయంగా రాబట్టాల్సిన నిధులను రాబట్ట లేకపోయారని, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో నిలదీయకుండా ఉత్తరాంధ్రను ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పాలన్నారు. ఇన్నాళ్లుగా వాయిదాలు వేస్తూ వచ్చి, ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ విశాఖ నుంచి పాలన సాగిస్తామని మోసగిస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక వసతులు కల్పనలేనూ,. ప్రభుత్వరంగ సంస్థలను రక్షించడంతో జగన్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

కొత్త ఓటర్ల నమోదుకు 56 దరఖాస్తులు

ప్రజాశక్తి - బుచ్చియ్యపేట : ఓటర్ల జాబితా సవరణకు రెండు రోజులు నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్‌లో కొత్తగా ఓటర్ల నమోదుకు 56 ఫారం -6 దరఖాస్తులు వచ్చాయనితహశీల్దార్ అరుణ్‌ఛంద్ర తెలిపారు. అలాగే ఫారం 7 ద్వారా చనిపోయి ఓట్ల తొలగింపునకు 18 దరఖాస్తులు,, అలాగే ఫారం 8 ద్వారా చేర్పులు మార్పులకు 260మంది దరఖాస్తులు చేసుకొన్నారని తెలిపారు. వీటిపై పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి- దేవరాపల్లి: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రహదారి భద్రత జాగ్రత్తలు, బాల్య వివాహాలు అరికట్టడం, మాదక ద్రవ్యాలు వినియోగం నిషేధం వంటి అంశాలపై విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంఇఒ పడాల్దాస్, హెచ్‌ఎం మహిళా పోలీస్ , వెలుగు సభ్యులు, మండల మహిళా సమాఖ్య సభ్యులు, ఎపిఎం ఎస్.ప్రభాకర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-సబ్బవరం: పౌష్టికాహారం తోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు భరణికాన రామారావు అన్నారు. కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బివి.రావు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉడికిన గుడ్లు పంపిణీ చేశారు.. సర్పంచ్ డి ప్రసాదరావు, ఉత్తరాంధ్ర పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్నికాన సాయినాధరావు, బి. సూరిబాబు, పల్లా తాతారావు, పల్లా సత్యనారాయణ, కోరాడ శ్రీను పాల్గొన్నారు.

హైస్కూల్‌లో విజిలెన్స్ వారోత్సవాలు

ప్రజాశక్తి- సబ్బవరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపోటీలు, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు విజిలెన్స్‌పై అవగాహన కల్పించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయులు ఎస్. తిరుపతిరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు డివిఇ.వేణుగోపాల్‌పాల్గొన్నారు.

బస్ కాంప్లెక్స్‌లో సౌకర్యాలు మెరుగుపరచాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి ఆర్‌టిసి బస్‌కాంప్లెక్స్‌లో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలని, అన్ని ఎక్స్‌ప్రెస్ సర్వీసులు అనకాపల్లి పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వచ్చేలా చర్యలు చేపట్టాలని వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్ కోరారు. సోమవారం ఆర్‌టిసి కాంప్లెక్స్‌లోని సమస్యలను స్వయంగా పరిశీలించి, వాటిపై ప్రజారవాణాధికారి పద్మావతికి వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి నుంచి తుమ్మపాల వెంకుపాలెం మీదుగా చోడవరం వెళ్లే ఆర్‌టిసి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. విశాఖ నగర పరిధిలోని ఆర్‌టిసి సిటీ బస్‌పాస్‌లను అనకాపల్లికి వర్తింజేయాలన్నారు.

కొత్తపట్నం విద్యార్థులకు ప్రత్యేక బస్ వేయాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి నుండి కొత్తపట్నం వెళ్లే బస్సు విద్యార్థులకు ప్రత్యేక బస్ వేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు కోరారు. ఈ మేరకు ఆర్‌టిసి డిఎంను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రమణ, కోశాధికారి జి.తరుణ్, సంబంధిత విద్యార్థులతో కలిసి విన్నవించారు. కొత్తపట్నం వెళ్లేందుకు సాయంత్రం 5:30 గంటలకు రావాల్సిన బస్సు, గంటన్నర వరకు ఆలస్యంగానే వస్తుండడంతో రాంబిల్లి వెళ్లేసరికి రాత్రి 9గంటలు దాటిపోతోందని, దీంతో విద్యార్థినులు బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తోందన్నారు. దీనిపై పలుమార్లు విన్నవించినా స్పందన లేదని, విద్యార్థినుల భద్రతను దృష్టిలో పెట్టుకునిక కత్తపట్నంకు ప్రత్యేక బస్ ఏర్పాటుచేయాలని కోరారు.

12 నుంచి నాగేంద్రస్వామి ఉత్సవాలు

ప్రజాశక్తి- అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం దిబ్బవీధిలో వెలసిన నాగేంద్రస్వామి దేవస్థానంలో నాగుల చవితి ఉత్సవాలు ఈనెల 12 నుంచి 17వతేదీ వరకు నిర్వహించనున్నారు. సోమవారం ఉత్సవాల వాల్ పోస్టర్స్‌ను వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఎస్‌కె.నాయుడు, బొడ్డేడ లోచన్, కొణతాల త్రినాథ్, మళ్ల జగదీష్, పీలా గిరి, పాల్గొన్నారు.

పట్టాలు పునరుద్ధరించాలని ధర్నా

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి- అనకాపల్లి : జగనన్న రీ సర్వేలో ఆర్ఒఆర్ రికార్డు నుంచి తమ పట్టాలను తొలగించారని, వాటిని తక్షణం పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద కే కోటపాడు మండలం కురువాడ శివారు ఆర్వె అగ్రహారం గ్రామానికి చెందిన దళితులు, గీత కార్మికులు, రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు మాట్లాడుతూ జగన్నాథపురం రెవెన్యూపరిధిలో పాతసర్వే నెంబర్ 9, కొత్త సర్వేనెంబర్ 189లో 4,5,6, 8,10,11, సబ్‌డివిజన్‌ల పరిధిలో 12 ఎకరాల భూములకు 3008లో అసైన్మెంట్ కమిటీతో ఆమోదంతో పట్టాలు ఇచ్చారని, ఆయా భూముల్లో మామిడి తోటలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. జగనన్న రీసర్వే జరిగేటప్పుడు సమాచారం ఇవ్వడంతో పాటు పట్టాలు కూడా సర్వే అధికారులకు చూపించామన్నారు. పట్టాలు వస్తాయని 18నెలలుగా ఎదురుచూసినా స్పందన లేకపోవడంతో సమాచారహక్కు చట్టంద్వారా వివరాలు కోరగా తమ భూములు కొండపోరంబోకులుగా నమోదు అయినట్టు తెలిసిందన్నారు. దీనిపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని జెసి జాహ్నవికి వినతిపత్రం అందజేశారు.. దీనిపై జెసి స్పందిస్తూ ఆర్‌డిఒతో దర్యాప్తు చేయిస్తామని హామీ ఇచ్చారు.

కక్ష సాధింపుతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు

మాట్లాడుతున్న నాగ జగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి : పార్టీకి, ప్రజలకు చంద్రబాబును దూరం చేయాలన్న కుట్రతో మోసపూరిత రాజకీయాలకు అలవాటు పడిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేతపై ఒకదాని వెంట మరొకటిగా తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరరావు మండిపడ్డారు. అవన్నీ జగన్‌రెడ్డి అండ్‌కో భస్మాసుర హస్తం కానున్నాయన్నారు. సోమవారం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబుపై జగన్‌రెడ్డి కక్ష సాధింపుకు పరాకాష్టకు చేరుకుందన్నారు. జైలులో ఉన్నప్పుడు కూడా ప్రజాసమస్యలపై ఆలోచించే చంద్రబాబు, కరువు రైతుల సమస్యలపై పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక సిఐడి అధికారులు బిసి సామాజిక వర్గానికి చెందిన టిడిపి నేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళి నరేంద్ర తదితరులపై తప్పుడు కేసులు పెట్టారని, నాలుగేళ్లవుతున్నా చార్జిషీట్ వేయలేకపోతున్నారన్నారు. చంద్రబాబు జైలుకెళ్లాకే ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు మననం చేసుకున్నారని, అందుకే దేశవిదేశాల్లో సంఘీభావంగా రోడ్డెక్కా రన్నారు. సమావేశంలో సాలాపు నాయుడు, సిమ్మిటి రామ కృష్ణ, కాయల ప్రసన్నలక్ష్మి, మల్ల గణేష్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నికైన ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ

ప్రజాశక్తి-.అనకాపల్లి : ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ ఎన్నిక మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు పర్యవేక్షణలో సోమవారం సిపిఎంకార్యాలయంలో జరిగింది. ముఖ్య సలహాదారులుగా విల్లూరి పైడారావు, గౌరవ అధ్యక్షులుగా బొడ్డేడ అప్పారావు, అధ్యక్షులుగా బొట్టా చిన్ని యాదవ్, ప్రధానకార్యదర్శిగా ఆళ్ల ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సూది కొండ మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులుగా బండి అప్పారావు, కోశాధికారిగా బొడ్డు సోమ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆడారి బుచ్చిరాము, సహాయక కార్యదర్శులుగా పొట్ల అప్పారావు, బొబ్బిలి గోవిందరాజులు, బుగ్గిడి నూక అప్పారావు, కుంచ చిన్ను నరిసే చిరంజీవి, కార్యవర్గసభ్యులుగా ముగడా అప్పారావు,పల్లా సత్య అప్పారావు బర్నికాన సూరిబాబు, భరినికాన మురళీకృష్ణ. తొత్తర నూకరాజు, బొడ్డేడ భాస్కర్, ఉప్పల సాయి, కొణతాల రాజు, అమలకంటి శంకర్,అమ్మోజి శ్రీను చింత నానాజీ, మానేపల్లి శ్రీనివాసరావు, శ్రీకాకుళం గణపతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్పందన అర్జీలకు స్పష్టమైన పరిష్కారం

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందనలో ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, ఎస్‌డిసి ఎ.మహేష్, డిఆర్‌డిఎ పీడీ పాల్గొని వినతులను స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 404 దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయి.

పోలీసు స్పందనకు 30 ఫిర్యాదులు

చట్టపరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ ఆదేశించారు. స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి 30 ఫిర్యాదులురాగా, వాటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి.కార్యక్రమంలో ఎఎస్‌పి (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, ఎస్ఐ బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్‌పి మురళీకృష్ణ

ఉన్నత స్థితికి తీసుకెళ్లేది పుస్తకాలే !

మాట్లాడుతున్న ఎఎస్‌పి బి.విజయభాస్కర్

ప్రజాశక్తి-అనకాపల్లి : సమాజంలో ఒక వ్యక్తిని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకెళ్లగలిగే శక్తి పుస్తకాలకు మాత్రమే ఉందని ఎఎస్‌పి బి.విజయభాస్కర్ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, నెహ్రూ యువ సంఘటన్, కేంద్ర హోం మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 'గిరిజన యువత ఎక్ఛేంజ్'లో భాగంగా జార్కండ్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన 200 మంది గిరిజన యువత (విద్యార్థులు) సోమవారం అనకాపల్లి గౌరీ గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంగా నిర్వహించిన చర్చావేదికలో పాల్గొని మాట్లాడారు. ఉజ్వల భవిష్యత్తుకు, ఎంచుకున్న కెరీర్‌లో విజయం సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి,నైపుణ్యం, జ్ఞానం, అనుభవాన్ని పెంపొందించుకోవాలన్నారు. అవగాహన లేమి, అనిశ్చితితో కొద్ది మంది విద్యార్థులు తప్పుడు కేరీర్‌లను ఎంపిక చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు 'ఏం చదవాలి ? ఎలా చదవాలి ? భయాన్ని ఎలా తొలగించుకోవాలి?' అనే అంశాలపై విజయభాస్కర్ విద్యార్థులకు వివరించారు. సామాజిక బాధ్యతగా స్థానికులు శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని ఎనిమిది దశాబ్దాలుగా నడపడం అభినందనీయమన్నారు. నెహ్రూయువ కేంద్ర యూత్ ఆఫీసర్ జి. మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాండ్రేగుల వెంకటరమణ, గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, ఆర్.లీలాప్రసాద్‌రెడ్డి, వై.మీనాక్షి, బి.చంద్రశేఖర్, బొడ్డేడ జగ్గఅప్పారావు, ఎం.శివరామకష్ణ పాల్గొన్నారు.

పంచకర్లకు ఘన స్వాగతం

ప్రజాశక్తి- పరవాడ: జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంచకర్ల రమేష్ బాబు పదవీ బాధ్యతలు స్వీకరించి అన్ని నియోజకవర్గాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటిసారి పెందుర్తి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఘనస్వాగతం లభించింది. పరవాడ మండలం దేశపాత్రునిపాలెం నుంచి మొదలై పరవాడ సినిమా హాల్ జంక్షన్, తహశీల్దార్ కార్యాలయం, లంకెలపాలెం జంక్షన్ మీదుగాసబ్బవరం మండలంలోకి భారీ బైక్, కారు ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు మోటూరు సన్యాసినాయుడు, దుల్ల రామానాయుడు, బుగిడి రామ గోవిందరావు, పిల్లా శివకృష్ణ, బలిరెడ్డి అప్పారావు కాంట్రాక్టర్, నరసింగరావు, గొన్న రమాదేవి, సుందరపు శ్రీను, సర్వసిద్ధి సన్యాసిరాజు, మడక రాజు నాయుడు, మడక రమణ పాల్గొన్నారు.

త్రిమూర్తులు బదిలీ

ప్రజాశక్తి-కె.కోటపాడు: మండలంలో ఎన్నికల సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న జె.త్రిమూర్తులు ఎలమంచిలి రీసర్వే డిప్యూటీ తహశీల్దారుగా బదిలీ అయ్యారు. ఇదే మండలంలో దాలివలస, కే సంతపాలెం, చంద్రయ్యపేట గ్రామాలకు గతంలో విఆర్‌ఒగా పనిచేసిన త్రిమూర్తులు, కొన్నాళుచీడికాడలో ఆర్ఐగా తర్వాత ప్రమోషన్‌పై కె.కోటపాడు ఎన్నికల సీనియర్ సహాయకులుగా వచ్చారు. ఇపుడు మళ్లీప్రమోషన్‌పై ఎలమంచిలి బదిలీపై వెళ్తుండడంతో ఆయనను తహసీల్దార్ రమేష్‌బాబుతోపాటు పలువురు అభినందించారు.

ఆలయ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పరవాడ: మండలంలోనిలంకెలపాలెం జంక్షన్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పదవ వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌ను సోమవారం పరవాడ సిఐ పెద్దిరెడ్ల ఈశ్వరరావు ఆవిష్కరించారు. ముందుగా స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మడక రమేష్ నాయుడు, రాఘవపురపు శ్రీనివాస్‌కుమార్, సూరపనేని శ్రీనివాసరావు, బలివాడ మహేశ్వరరావు, పున్నాన వాసుదేవరావు, సాలాపు వెంకట అప్పారావు, కామిశెట్టి సాంబశివరావు, కోట్ని శ్రీనివాసరావు, తణుకు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలపై సమీక్ష

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఓటర్ల నమోదుపై సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్వోలతో రెవెన్యూ డివిజనల్ అధికారి జయరాం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారం 6,7,8లపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి తొలగింపు, మార్పులు, చేర్పులు పారదర్శకంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అన్నాజీరావు, పాల్గొన్నారు.

బుచ్చియ్యపేట: కొత్త ఓటర్స్ నమోదులో రెండు రోజులు స్పెషల్ డ్రైవ్‌పై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఫారం 6 ద్వారా 56మంది ఓట్లు నమోదు, ఫారం 7 చనిపోయిన వారు 18, ఫారం 8 చేర్పులు, మార్పులకు 260మంది దరఖాస్తులు చేసుకొన్నారని తహసీల్దార్ అరుణ్ చంద్ర సోమవారం తెలిపారు. అలాగే డిసెంబర్ చివరి నాటికి కొత్త ఓట్లు నమోదు పాటు ఫారం 7,8, ద్వారా సవరణ చేసుకోవచ్చునని తెలిపారు.

బుచ్చయ్యపేటలో జాబితాలు పరిశీలిస్తున్న తహసీల్దార్ అరుణ్ చంద్ర

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

చెక్కు అందజేస్తున్న ఎంపిపి పెదబాబు

ప్రజాశక్తి-మాడుగుల:ప్రమాదంలో భర్తను కోల్పోయిన పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద సోమవారం రూ.5 లక్షలు అందించారు. మండలంలోని జంపెన గ్రామానికి చెందిన దేవా గుప్త సురేష్ ద్విచక్ర వాహన ప్రమాదంలో ఐదు నెలల క్రిందట మృతి చెందాడు. మృతుడు సురేష్ కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్త మృతి చెందడంతో సర్పంచ్ నేమాల గురువు నాయుడు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్, మంత్రి బూడి ముత్యాల నాయుడు చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఎంపీపీ వేమవరపు రామధర్మజ చేతుల మీదుగా అందించారు.

నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లికి చెందిన ద్వారపురెడ్డి వెంకటరమణ కుమారుడు ద్వారపురెడ్డి చంద్రమౌళి కరెంటు షాక్ కు గురవడంతో శస్త్ర చికిత్సలో వైద్యులు చేతులు, కాళ్ళు ను మోకాలి తొలగించ వలసి వచ్చింది. ఈ మేరకు కుటుంబ సభ్యులకు రూ. 5లక్షల సీఎం సహాయనిధి చెక్కును కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే గణేష్ అందజేశారు.

8న వేలంపాట

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో సర్వే నెంబర్ 315 రెవెన్యూ కొండ భూమి 150 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 576 యూకలిప్టస్ చెట్లకు ఈనెల 8న వేలంపాట నిర్వహించనున్నట్లు సచివాలయ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలిపారు. దాదాపు 470 టన్నుల అంచనాను అటవీ శాఖ అధికారులు రూపొందించారు. రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల సమక్షంలో ఈ వేలంపాట కోటవురట్ల సచివాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాటలో పాల్గొనే వ్యక్తులు రూ.50,000 ధరావత్తు చెల్లించాలని తెలిపారు. పాట ఖరారైన 15 రోజుల్లో మొత్తం చెల్లించి కటింగ్ ఆర్డర్ పొందాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

సిపిఐ ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి -కొత్తకోట: గత కొన్నేళ్ళ గా వార సత్వంగా అనుభవిస్తున్న సాగు భూమిని వేరొకరి పేరున ఆన్ లైన్ చేసిన గుడివాడ రెవెన్యూ కార్యదర్శి పల్లా నారాయణరావును విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో రావికమతం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ మేరకు తహసిల్దార్ మహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జి జోగిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండల రావు తదితరులు మాట్లాడుతూ, గుడివాడ రెవెన్యూ పరిధి పిల్లవానిపాలెం గ్రామానికి చెందిన యన్నం శెట్టి సత్తిబాబుకు వారసత్వంగా సర్వే నెంబర్లు 326/8, 326/9,326/10లో అదే గ్రామానికి చెందిన గోకాడ రాజు భూమి తనదంటూ 2018 వ ఏడాది లో వివాదాలు పడ్డారని పేర్కొన్నారు.అప్పటి తహసి ల్దార్ సదరు భూమి యన్నంశెట్టి సత్తిబాబుకి చెందిందని ధ్రువీకరణ చేశారన్నారు. ఆ భూమిపై ఎటువంటి రెవిన్యూ పరమైన మార్పులు చేపట్టకుండా అప్పటి తహసిల్దార్ రెడ్ మార్కులో పెట్టారని తెలిపారు. ఇటీవల సత్తిబాబు ఆరోగ్యం లేక పోవడంతో కొంతమంది.వ్యక్తుల వీఆర్వో నారాయణరావుకి డబ్బు ఆశ చూపడంతో ఆన్ లైన్ ప్రకీయ చేసారని ఆరోపించారు.హక్కుదారుడైన యన్నం శెట్టి సత్తిబాబును కాదని ఎలా ఆన్ లైన్ చేశారని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ మురళికి ఘన సత్కారం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించే రెడ్‌క్రాస్ హోంలెస్ షెల్టర్ మేనేజర్ ఆవాల మురళికి ఘన సత్కారం దక్కింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ విశాఖ ఛైర్మన్ డాక్టర్.వై.శివనాగేంద్ర రెడ్డి, కార్యదర్శి పి.రవి కుమార్ సహాయంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్న మురళిని సోమవారం కెజిహెచ్ వైద్యులు ఘనంగా సత్కరించారు. విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున చేతుల మీదుగా జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఆర్ఎంఒ డాక్టర్.అరుణా దేవి, సిఎస్ఆర్ఎంఒ వాసుదేవ్, రెడ్‌క్రాస్ విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ సంతోష్, అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కోన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర సంబరాలు

నర్సీపట్నంలో పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:ప్రజా సంకల్ప యాత్రకు ఆరు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం అబీద్ సెంటర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోను సిఎం జగన్ అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు అప్పలనాయుడు, రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు శివ పాల్గొన్నారు.

నక్కపల్లి:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు .నక్కపల్లి వైసీపీ కార్యాలయం వద్ద సోమవారం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర 6 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వైసీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు .ముందుగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు .అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వీసం మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నానాజీ, నాయకులు రాజు ,తాతారావు, ముద్దా శ్రీను పాల్గొన్నారు.

సీతమ్మధార : జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రజాసంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యాన స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, ఆనాడు ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి కనుగుణంగా పథకాలను రూపొందించి ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అల్లు శంకరరావు, కె.అనిల్ కుమార్ రాజు, సారిపిల్లి గోవింద్, ఆళ్ళ లీలావతి, పి.ఉషశ్రీ, వి.ప్రసాద్, బర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన గంజాయి

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- చీడికాడ:మండలంలోని గుంటి కొత్తూరు వంతెన వద్ద పోలీసులు గంజాయి కారును చేజింగ్ చేసి పట్టుకొని స్వాధీన పరుచుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం ఉదయం కోనాం సమీప గుడివాడ మీదుగా గంజాయి కారు వస్తున్నట్లుగా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గోవిందరావుకు అందిన సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ కోనాం సమీపాన కారును ఆపి పరిశీలించారు. దీంతో, కారు అతివేగంగా నడిపి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దీంతో హెడ్ కానిస్టేబుల్ చెక్పోస్ట్ వద్దన్న సిబ్బంది వెంటపడగా గంజాయి ఉన్న కారు గుంటి కొత్తూరు వంతెన వద్ద విడిచిపెట్టి నిందితులు పరారయ్యారు. ఎస్ఐ రామారావు సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు దీనికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

రావికమతంలో బైక్ దగ్ధం

ప్రజాశక్తి-రావికమతం: మండల కేంద్రంలో గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టి పరారయ్యారు. మండల కేంద్రానికి చెందిన కోసిరెడ్డి శ్రీను ఆదివారం సాయంత్రం ఎప్పటి మాదిరిగానే ఇంటి ముందర ద్విచక్ర వాహనాన్ని పెట్టారు. ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టి కాల్చివేశారు. బైకు కాలుతున్నప్పుడు శబ్దం రావడంతో గమనించిన శ్రీను తల్లి బయటకు వచ్చి చూడగా అప్పటికే ద్విచక్ర వాహనం పూర్తిగా కాళీ బూడిదయింది .పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమీక్ష చేస్తున్న ఎమ్మెల్యే

రోడ్డు విస్తరణపై సమావేశం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి నిర్మించే 40 అడుగుల రోడ్డు విస్తరణ పై 173 మంది బాధితులతో అభిప్రాయ సేకరణ చేపట్టారు. సోమవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఎంఎల్ఏ పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితులతో ఆయన మాట్లాడారు. వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి చోడవరం రోడ్డు పెదబొడ్డేపల్లి కరెంట్ కార్యాలయం వరకు 40 అడుగుల రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇల్లు, స్థలం కోల్పోతున్న వారితో మున్సిపాలిటీ అధికారులు అభిప్రాయాలు సేకరించారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

9న బిఎస్‌పి బహిరంగ సభ

ప్రజాశక్తి-గొలుగొండ: బిఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 9న నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ బొట్టా నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం గొలుగొండ మండల కేంద్రంలో బహిరంగసభకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కొల్లి గంగాధర్, నర్సీపట్నం నాయకులు కిల్లాడ సూరిబాబు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పట్టాలు, మెలిపాక శివ, బివియఫ్ నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

విధులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి -చీడికాడ: సచివాలయం ఉద్యోగులు విధులు సక్రమంగా నిర్వహించాలని ఎంపిడీవో జయ ప్రకాష్ రావు సూచించారు. చీడికాడ మండలంలో కోణం సచివాలయాన్ని ఎంపిడీవో జయప్రకాశరావు సోమవారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సచివాలయం సిబ్బంది విధులకు సమయానికి హాజరు అవ్వాలని ఆదేశించారు. ప్ర జలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో వారికి సహాయ పడాలన్నారు.

శ్రీ ప్రకాష్‌లో ఘనంగా రిమ్-జిమ్

ప్రజాశక్తి -పాయకరావుపేట:స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో రిమ్ జిమ్ 2023 ఘనంగా ప్రారంభమైంది. ఈ రిమ్-జిమ్‌కు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల తుని, పాయకరావుపేట, అన్నవరం శాఖల విద్యార్థులు సుమారు 4500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాహిత్యం, సంగీతం, ఆటలు, క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ తదితర 29 రకాల పోటీలు నిర్వహిస్తున్నామని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ తెలిపారు. ఈ రిమ్ జిమ్ కార్యక్రమం ఈ నెల 11వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్చార్జిలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు సులభతరం

ప్రజాశక్తి-కోటవురట్ల:ప్రభుత్వం నూతనంగా నూతనంగా చేపట్టిన కార్డు 2.0 విధానంతో రిజిస్ట్రేషన్లు సరళతరం అవుతాయని సబ్ రిజిస్టర్ మూర్తి తెలిపారు. ఇల్లు, వ్యవసాయేతర, వ్యవసాయ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ ప్రక్రియ క్రమ బద్ధీకరించేందుకు రూపొందించిన కార్డు 2.0 ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ ఇంటిగ్రేషన్ మ్యుటేషన్ మేడ్ ఈజీ ప్లాట్ ఫామ్ ద్వారా సరళతరం అవుతుందని తెలిపారు.ఈ వినూత్న విధానం బ్యూరో క్రెటిక్ అడ్డంకులను ఘనంగా తగ్గిస్తుందని, దీంతో పౌరులకు మరింత సులభతరం కానున్నట్లు తెలిపారు. సత్వర సేవలతో పాటు ఈ స్టాంపు రిజిస్ట్రేషన్ రుసుములన్ని ఒకే చోట చెల్లించే విధంగా వెసులుబాటు ఉంటుందన్నారు. కాగా ఈ విధానం ప్రారంభం రోజే కార్యాలయం ఖాళీగా దర్శనం ఇచ్చింది.

సంచరిస్తున్న కోతులు

40 కోతులు పట్టివేత

ప్రజాశక్తి-వడ్డాది:కోమళ్లపూడి పంచాయతీలో కోతులు పట్టివేత కార్యక్రమం చురుగ్గా సాగుతుంది. విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తన సొంత నిధులతో కోతుల పట్టివేత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముప్పు తిప్పలు పెడుతున్న కోతుల బారి నుండి పంటలను కాపాడుకోవడం రైతులకు పెద్ద సవాల్‌గా మారింది. పతియేటా పంట నష్టపోవాల్సి వస్తుంది. నావాసాల మధ్య కోతులు సంచరిస్తుండటతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నేపథ్యంలో గేదెల సత్యనారాయణ స్పందించి కోతుల పట్టివేతకు నిధులు సమకూర్చారు. ఆయన సూచనతో అగ్గిరామడు బృందం గ్రామంలో బోనులు ఏర్పాటు చేసి కోతులను పట్టుకుంటున్నారు. సోమవారం 40 కోతులను బోనులలో బంధించారు. వీటిని సుదూర ఏజెన్సీ ప్రాంతంలో విడిచిపెట్టనున్నట్లు తెలిపారు. కోతుల పట్టివేతకు నిధులు సమకూర్చిన సత్యనారాయణను గ్రామస్తులు అభినందించారు.

15న ప్రజా రక్షణ భేరి సభకు తరలిరండి

-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అసమానతలు లేని సమాజం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. సోమవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అన్ని తరగతులపైనా పెద్ద ఎత్తున దాడి చేస్తోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడం, మూసివేయడానికి సిద్ధపడిందన్నారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతుంటే మోడీ ప్రభుత్వం లెక్కచేయడం లేదన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేనలు మోడీకి దాసోహం అయిపోయాయని విమర్శించారు. సిపిఎం ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు వస్తోందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సుయాత్రలు జరుగుతున్నాయన్నారు. వీటి ముగింపు సందర్భంగా ఈ నెల 15న విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో మహా ప్రదర్శన ప్రారంభమై ఎంబి స్టేడియం వరకు సాగుతుందన్నారు. ఈ సభకు విశాఖ నుంచి భారీగా తరలివెళ్తున్నట్లు తెలిపారు. 500 మంది విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పేరుతో బైకు యాత్రగా వెళ్లనున్నారని చెప్పారు. ప్రదర్శన ముందు భాగాన రెడ్‌షర్ట్ వాలంటీర్లు 200 మంది ఉంటారన్నారు. డప్పులు, కోలాటం, ఇతర సాంస్కృతిక కళారూపాల కళాకారులు పాల్గొంటాయన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, కెఎం.శ్రీనివాస్, బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, బి.జగన్ పాల్గొన్నారు.

గొలుగొండ:విజయవాడలోఈ నెల 15న జరిగే ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు కోరారు. సోమవారం గొలుగొండ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఎస్.గదబపాలెంలో సిపిఎం సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి బైక్ ర్యాలీని ప్రారంభించారు. నిమ్మగెడ్డ, సీతకండి, గైరంపేట, ముంగర్లపాలెం మీదుగా పాకలపాడు, పోలవరం, చీడిగుమ్మల తదితర గ్రామాలలో బైకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ, విభజన హామీలను బిజెపి ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫాక్టరీ, రామాయపట్నం మేజర్ పోర్టు, రాజధాని నిర్మాణం వంటి హామీల అమల్లో రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు.విశాఖ ఉక్కును తెగనమ్మడానికి తయారైందన్నారు. సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ, బిజెపి ప్రజల మధ్య విద్వేషాలు రాజేస్తోందన్నారు. సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మట్లాడుతూ,దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలు విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధికి దూరమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మణరావు, శివ, పండు, బాలరాజు, రాంబాబు పాల్గొన్నారు.

గాజువాక : ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరగనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ హెచ్‌బి.కాలనీ సంతలో సోమవారం రాత్రి సిపిఎం నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొవిరి అప్పలరాజు, పాల అప్పలరెడ్డి, బైరెడ్డి గుర్రప్ప, పాల వెంకయ్య, కణితి అప్పలరాజు పాల్గొన్నారు.

అధ్యాపకుల మాటలు వినండి

-రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
-అవంతి కళాశాలలో ఘనంగా ఇండక్షన్ మీట్

మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-మాకవరపాలెం:మాకవరపాలెంలోని అవంతి కళాశాలలో సోమవారం ఇండక్షన్ మీట్ నిర్వహించారు. మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, 20 సంవత్సరాల క్రితం ఇదే కళాశాలలో విద్యార్థిగా చదివిన తాను అదే కళాశాలకి ముఖ్య అతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు వారికి మంచి మేధాశక్తి కలిగి ఉందని వివిధ దేశాలో పని చేసే ప్రతీ నలుగురు ఉద్యోగులలో ఒక తెలుగువారు ఉన్నారన్నారు. గురువులు విద్యార్థుల్ని మంచి మార్గంలో ఉంచడానికి క్రమశిక్షలో పెట్టడానికి సూచనలు, సలహాలు ఇస్తుంటారని, వాటిని పెడచెవులు పెట్టకుండా తూచా తప్పకుండా పాటించాలన్నారు. భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ. విద్యార్థులు ఎన్నుకునే రంగం ఏదైనా కానీ కృషి, పట్టుదలతో పని చేయడంతో అత్యున్నత స్థానాన్ని అందిపుచ్చుకోగలమని, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం మాటలను గుర్తు చేశారు. కమ్యూనికేషన్ స్కిల్స్ సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడంతో మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ మాట్లాడుతూ, నర్సీపట్నం ప్రాంతంలో ఒక పరిశ్రమను ఏర్పాటు చేయాలని మంత్రి అమర్‌నాథ్‌ను కోరారు. జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ మాట్లాడుతూ, మన జీవితంలో కాలం చాలా విలువైందని, వృధా చేయకుండా నిరంతరం విజయం కోసం కృషి చేయాలన్నారు. నిఎన్ఎస్ఓఎల్ సైంటిస్ట్ పివిఎస్.గణేష్ మాట్లాడుతూ,స్వదేశీ పరిజ్ఞానంతో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో మన దేశంలోనే ఆయుధాలు తయారు చేస్తున్నారన్నారు. పినాం పీపుల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిండి మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్‌లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. జెఎన్‌టియు విజయనగరం ఆచార్యులు డాక్టర్ కె.బాబులు మాట్లాడుతూ, విద్యార్థుల మంచి మార్కులు పొందటానికి ప్రయత్నం చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ, అవంతి కళాశాలలో అత్యుత్తమ సాంకేతిక నైపుణ్యాన్ని బోధిస్తూ...వేల సంఖ్యలో ఇంజనీర్లను తయారు చేస్తుందన్నారు. వాయిస్ మ్యూజిక్ నేపథ్య గాయకులు మిస్ ప్రియదర్శిని, మిస్టర్ విగ్నేష్‌చే సంగీత విభావరి జెమినీ టీవీ సేమ్ మిస్టర్ చిరంజీవిచే ధ్వని అనుకరణ విద్యార్థులను ఉర్రూతలూగించింది. విద్యార్థులు నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

ఎఐజిఇటిఒఎ రాష్ట్ర అధ్యక్షునిగా కొల్లి మహేంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆల్ ఇండియా గ్రాడ్యుయేట్ ఇంజినీర్ అండ్ టెలికం ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎఐజిఇటిఒఎ) రాష్ట్ర అధ్యక్షునిగా కొల్లి మహేంద్ర ఎన్నికయ్యారు. విజయవాడలో అసోసియేషన్ రాష్ట్ర సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో అసోసియేషన్ కేంద్ర నాయకులు సురేష్ కుమార్, రాష్ట్ర నాయకులు దొంగ శ్రీనివాస్, విశాఖ జిల్లా నాయకులు దేవుడు బాబు, స్వరూపరాణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి దినపత్రిక విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను.

అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన

-: విలేకరులు కావలసిన ప్రాంతాలు :-

అగనంపూడి, కూర్మన్నపాలెం, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, అల్లిపురం, సాగర్‌నగర్, డాబాగార్డెన్స్, మద్దిలపాలెం, సిరిపురం, ఎ.యు., క్రైం రిపోర్టర్, జిల్లా పరిషత్, రాంపురం, ఎన్ఎడి జంక్షన్, కంచరపాలెం, పెదగంట్యాడ, అనకాపల్లి రూరల్

ఇంటర్వ్యూ : తేది 14-11-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 94900 99125, 94915 70765

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3 'జ' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46